ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# విశ్వ వినువీధుల్లో తెలుగు రంగస్థల వైభవాన్ని చాటిన డా॥ మొదలి నాగభూషణ శర్మ గారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక యన్.టి.ఆర్.రంగస్థల పురస్కారాన్ని 2012 సం॥రానికి అందుకుంటున్న సందర్భంగా సమర్పించిన ప్రశంసా పత్రం.

అపూర్వ రంగస్థల సవ్యసాచీ !

1935 సం॥లో జన్మించిన మీరు తెలుగు నాటక రంగానికి నటుడుగా, రచయితగా, దర్శకుడిగా, అధ్యాపకుడిగా, నిర్దేశకుడిగా, అనువాదకుడిగా, పరిశోధకుడిగా అందించిన సేవలు అపూర్వమైనవి, అజరామరమైనవి.

అసమాన సర్వకళా సంపర్కీ !

కన్యాశుల్కం, ముద్రారాక్షసం, విశ్వశాంతి లాంటి ఎన్నెన్నో నాటకాల్లో నటుడిగా, నరజాతి చరిత్ర, కాయితం పులి లాంటి 60 కి పైగా మహోన్నతమైన నాటకాలకు రూపుదిద్దిన అద్భుత దర్శక చక్రవర్తులు మీరు.

విషాదాంతం, ప్రజానాయకుడు ప్రకాశం, అంధయుగం, మన్మధుడు మళ్ళీపుట్టాడు లాంటి 40 కి పైగా నాటకాలు, నూరేళ్ళ తెలుగు నాటకం, కన్యాశుల్కం - నూరేళ్ళ సమాలోచనం లాంటి మీ పరిశోధనాత్మక గ్రంధాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం. మీరు ఆంగ్లంలో వెలువరించిన "సురభి థియేటర్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్" "హిస్టరీ అండ్ కల్చర్ ఆఫ్ ఆంధ్రాస్" "తెలుగు థియేటర్ అండ్ ఆచార్య ఆత్రేయ" లాంటి ఎన్నెన్నో విలక్షణ పరిశోధనాత్మక గ్రంధాలు అజరామరమైన ఆణిముత్యాలు.

అమేయ మేధాసందీప్తి !

వివిధ హోదాలలో హైదరాబాద్, ఉస్మానియా, పొట్టి శ్రీరాములు, కేంద్రీయ విశ్వవిద్యాలయాల రంగస్థల శాఖలలో పని చేసిన మీరు, సంస్కృత, కన్నడ, ఆంగ్ల నాటకాలను అద్భుతంగా తెలుగులో అనువదించిన ఘనాపాటి. రష్యా, అమెరికా లాంటి దేశాల్లో శిక్షణా తరగతులు నిర్వహించి తెలుగు నాటకరంగానికి మీరందించిన ఉపకారం ఉపయుక్తమైంది.

రంగస్థల సేవే నిత్య యజ్ఞంగా, నాటకరంగ పరిశోధనలే నిత్య కర్తవ్యంగా, నటశిక్షణే నిరంతర ధ్యేయంగా భావిస్తూ తెలుగు నాటకరంగానికి మీరందిస్తున్న అపూర్వ సేవలను గుర్తించి "యన్.టి.ఆర్. రంగస్థల పురస్కారం" తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సముచితంగా మిమ్మల్ని సత్కరిస్తోంది.

కిరణ్ రెడ్డి

విజయనగరం
27.01.2013

ఎస్. కిరణ్ కుమార్ రెడ్డి,
ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్